క్లుప్తంగా

సమగ్ర విద్యాభివృద్ధికి కృషి చేయాలి

● డీఈవో అశోక్

పెర్కిట్: ప్రైవేటు పాఠశాలలు అన్ని వర్గాల విద్యా ర్థులకు నాణ్యమైన విద్యనందిస్తూ సమగ్ర విద్యాభివృద్ధికి కృషి చేయాలని డీఈవో అశోక్ సూచించా రు. పెర్కిట్‌లో ఆర్మూర్ మండల ప్రైవేట్ స్కూల్ అ సోసియేషన్ నాయకులు గురువారం నిర్వహించిన కార్యక్రమానికి డీఈవో హాజరై మాట్లాడారు. అనంతరం డీఈవోను అసోసియేషన్ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు భరత్‌చంద్ర మల్లయ్య, విద్య ప్రవీణ్, స్కాలర్స్ వేణు, కాంతి గంగారెడ్డి, శ్రీ భాషిత సుందర్ తదితరులు పాల్గొన్నారు.

ఖిల్లాను సందర్శించిన విద్యార్థులు


బాల్కొండ ఖిల్లాపై నచికేత విద్యార్థులు

బాల్కొండ: మండల కేంద్రంలోని ఖిల్లాను గురువారం బాల్కొండ మండలం కిసాన్‌నగర్‌కు చెందిన నచికేత ఆవాస విద్యార్థులు సందర్శించారు. ఖిల్లాపై ఉన్న ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఖిల్లా గురించి విద్యార్థులకు చరిత్రకారుడు నర్సింగ్ రావు వివరించారు. విద్యార్థులు, సిబ్బంది ఉన్నారు.

ఫ్లెక్సీలు చించడం అమానుషం



మాట్లాడుతున్న ఫౌండేషన్ సభ్యులు

ఆర్మూర్‌టౌన్: మహాశివరాత్రి సందర్భంగా సిద్దుల గుట్టపై ఏర్పాటు చేసిన స్వాగత ఫ్లెక్సీలను కొందరు చించడం అమానుషమని ఈఆర్ ఫౌండేషన్ సభ్యులు అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. సామాజిక సేవ చేసే ఈ ఫౌండేషన్‌లో అన్ని వర్గాల వారు ఉన్నారని అన్నారు. సిద్దులగుట్టపై ఏర్పాటు చేసిన మూడు ఫ్లెక్సీలను కొందరు చించడంపై తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సభ్యులు రాజ్‌కుమార్, రాంప్రసాద్, కిట్టు, శ్రీకాంత్‌గౌడ్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

బారులు తీరిన ఓటర్లు

● ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న టీచర్లు, పట్టభద్రులు
● బందోబస్తు నిర్వహించిన పోలీసులు


బోధన్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు మేడపాటి ప్రకాశ్‌రెడ్డి


రుద్రూర్ పోలింగ్ కేంద్రం వద్ద క్యూ కట్టిన పట్టభద్రులు

సాక్షి నెట్‌వర్క్: పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ఆర్మూర్, బోధన్ రెవెన్యూ డివిజన్ పరిధిలో గురువారం ప్రశాంతంగా ముగిసింది. ఆర్మూర్ రెవెన్యూ పరిధిలో ఉపాధ్యాయులు 990 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 94.38 శాతం, పట్టభద్రులు 9,503 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 77.92 శాతం పోలింగ్ నమోదైంది. బోధన్ రెవెన్యూ పరిధిలో ఉపాధ్యాయులు 660 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 94.15 శాతం, పట్టభద్రులు 4,106 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటింగ్ 81.52 శాతం నమోదైంది. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు.


నవీపేటలో.. సీనియర్ పట్టభద్రులు


బాల్కొండలో క్యూలో ఉన్న పట్టభద్రులు


రెంజల్‌లో మొదటిసారి ఓటేసిన పట్టభద్రులు



పెర్కిట్‌లో బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు


ఆలూర్‌లో ఓటు వేయడానికి వచ్చిన పట్టభద్రులు


నందిపేటలో బారులు తీరిన పట్టభద్రుల ఓటర్లు


ఓటు హక్కు వినియోగించుకున్న యువకులు


బోధన్‌లో క్యూలో ఉన్న పట్టభద్రులు


సాలూరలో బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు


సాలూరలో..


వేల్పూర్‌లో..


చందూర్‌లో..


బోధన్‌లో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఏసీపీ

ప్రత్యేక పూజలు.. అన్నదానాలు

● ఆలయాల్లో శివలింగానికి అన్నపూజలు
● పలుచోట్ల కుస్తీ పోటీలు

సాక్షి నెట్‌వర్క్: మహాశివరాత్రి సందర్భంగా ఆలయాల్లో గురువారం ప్రత్యేక పూజలు, అన్నదానాలు నిర్వహించారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని శివాలయాల్లో ఆలయ, గ్రామ కమిటీ సభ్యులు పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. ఆలయాల్లో శివలింగానికి అన్నపూర్ణ అభిషేకంతో అలంకరించారు. బుధవారం రాత్రి పలు ఆలయాల్లో శివపార్వతుల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. పలు చోట్ల వీడీసీ సభ్యులు కుస్తీ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులకు అందజేశారు. పొతంగల్ మండలం కారేగాం స్వయం భూ లింగేశ్వర మహదేవుని ఆలయంలో బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.


సిద్ధులగుట్టపై అన్నపూజ చేస్తున్న అర్చకులు


రెంజల్‌లో శివునికి అన్నపూజ చేసిన భక్తులు


బాల్కొండ: లింగమయ్య ఆలయంలో..


రెంజల్‌లో పూజలో పాల్గొన్న భక్తులు


పొతంగల్: కారేగాం మహదేవుని ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పోచారం


సాలూరలో కుస్తీపడుతున్న మల్లయోధులు


నవీపేట: జన్నెపల్లిలో..


రుద్రూర్ మండలం చిక్కడపల్లిలో..


పెర్కిట్: చేపూర్‌లో అన్నదానం చేస్తున్న సభ్యులు

ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలి

సిరికొండ: విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలని ఇంటెలిజెన్స్ డీఎస్పీ సంగెం మధుసూదన్ అన్నారు. సిరికొండ మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో గురువారం పదో తరగతి విద్యార్థులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి ఆయన ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తమలో ఉన్న బలం, బలహీనతలను తెలుసుకొని వాటిని మెరుగుపర్చుకోవడానికి కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు.

జాతీయ సదస్సుకు తరలిన సీపీఐ నాయకులు


ఢిల్లీ జాతీయ సదస్సుకు వెళ్తున్న నాయకులు

ఆర్మూర్: ప్రజాసమస్యలపై పోరాడదామనే నినాదంతో ఢిల్లీలో శుక్రవారం నిర్వహించే జాతీయ సదస్సుకు ఆర్మూర్ ప్రాంతం నుంచి సీపీఐఎంఎల్ మాస్‌లైన్ నాయకులు గురువారం బయలుదేరి వెళ్లారు. ఢిల్లీకి వెళ్లిన వారిలో నాయకులు వి ప్రభాకర్, రామకృష్ణ, దేవరాం, రమేశ్, మల్లేశ్, సారా సురేశ్, జగంగాధర్, సత్తెవ్వ, నరేందర్, సురేశ్, గోదావరి, సత్తెవ్వ, గంగామణి, అనీష్ తదితరులు ఉన్నారు.

ఆజాద్ యువతరానికి ఆదర్శం


ఆర్మూర్‌లో ఆజాద్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు

ఆర్మూర్: బానిస సంకెళ్ల విముక్తికి ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు చంద్రశేఖర్ ఆజాద్ దేశ యువతకు ఆదర్శమని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ఆర్మూర్ సబ్ డివిజన్ కార్యదర్శి కిషన్, పీడీఎస్‌యూ ఆర్మూర్ ఏరియా అధ్యక్షుడు నిఖిల్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని కుమార్ నారాయణ భవన్ ప్రాంగణంలో చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతిని పీడీఎస్‌యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఆజాద్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు రవి, తూర్పాటి శ్రీనివాస్, నరేశ్, రాజన్న, వినోద్, సిద్ధు, బాలు, నితిన్ పాల్గొన్నారు.

పాఠశాలలో ఘనంగా సైన్స్‌డే

మాక్లూర్: మండల కేంద్రంలోని బ్లూమింగ్ బడ్స్ పాఠశాలలో గురువారం సైన్స్ ఫేర్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను పాఠశాలలో ప్రదర్శించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు వాటిని పరిశీలించారు. కార్యక్రమంలో వ్యాపారవేత్త దినేశ్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ప్రాజెక్టులను పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1	ఛావా(హిందీ)-10.15, శబ్దం (తెలుగు) -1.35, సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు) -4.40, అగత్యా(తెలుగు)-7.50, రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-10.40
స్క్రీన్-2	శబ్దం(తెలుగు)-10.05, ఛావా (హిందీ) -1.10, 7.35, 10.55, మజాకా (తెలుగు) -4.30
స్క్రీన్-3-	రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-10.10, మజాకా(తెలుగు)-1.20, గ్యాంగ్స్ ఆఫ్ వేస్ పూర్(హిందీ)-4.25, శబ్దం(తెలుగు)-7.40, 10.45
స్క్రీన్-4	నేనెక్కడున్నా(తెలుగు)-10.45, గార్డ్(తెలుగు)-1.25, ఛావా(హిందీ)-4.00, రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-7.20, మజాకా(తెలుగు)-10.30

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఛావా(హిందీ)-11.00, 4.40, 7.30, 10.20, అగత్యా(తెలుగు)-1.40
స్క్రీన్-2	అగత్యా(తెలుగు)-11.00, 4.40, మజాకా (తెలుగు) - 1.45, 7.35, 10.30
స్క్రీన్-3	గార్డ్(తెలుగు)-10.50, రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్(తెలుగు)-1.40, 7.30, శబ్దం(తెలుగు)-4.40, 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఛావా(హిందీ)-10.05, మజాకా (తెలుగు) - 1.25, టర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-4.30, 7.40, 10.50
స్క్రీన్-2	సందీప్‌కిషన్ మజాకా(తెలుగు)- 10.00, 4.15, రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)- 1.05, ఛావా(హిందీ)-7.20, 10.40
స్క్రీన్-3	రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-9.40, ఛావా(హిందీ)-12.50, తండేల్(తెలుగు) - 4.10, 10.20, మజాకా(తెలుగు) - 7.15
స్క్రీన్ -4	ఓయ్(తెలుగు)-10.05, జాబిలమ్మ నీకు అంత కోపమా(తెలుగు)-1.30, ఛావా(హిందీ)-4.20, సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)- 7.40, మజాకా(తెలుగు)-10.40

లలితామహల్	తండేల్
దేవి	మజాకా
నటరాజ్	ఛావా(హిందీ)
విజయ్	సంక్రాంతికి వస్తున్నాం

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	180	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	89,700	వెండి(కిలో)	1,02,000
22 క్యారెట్స్	82,710		

- నిజామాబాద్ బిజినెస్

ప్రాణాలు తీసే జొన్న లాప


ఆర్మూర్ ప్రాంతంలో సాగవుతున్న ఎర్రజొన్న

● పశువుల పాలిట విషంగా మారిన వైనం
● చికిత్స కోసం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రాపిడ్ రెస్పాన్స్ టీం ఏర్పాటు

ఆర్మూర్: ఎర్రజొన్న పంట కోతలతో వచ్చే లాపను తినడం పశువుల పాలిట శాపంగా మారుతోంది. వ్యవసాయంలో రైతులతో మమేకమై ఆర్థికంగా ఆసరాను కల్పించే పశువులు జొన్న లాపను తినడం వల్ల మృత్యువాత పడే ప్రమాదం ఉంది. దీంతో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జొన్న లాపను తినడం వల్ల పశువులకు కలిగే ప్రమాదం గురించి అవగాహన కల్పిస్తూ చర్యలు తీసుకుంటున్నారు. అస్వస్థతకు గురైన పశువులకు చికిత్స చేయడానికి రాపిడ్ రెస్పాన్స్ టీంను సైతం ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో మిగతా ప్రాంతాల్లా కాకుండా ఆర్మూర్ ప్రాంతంలో రైతులు కొన్ని ప్రత్యేక పంటలు పండిస్తున్నారు. అదే సమయంలో పంటలతో పాటు పాడిని సైతం పెంపొందించుకుంటారు. అయితే పాడి రైతులు పశుగ్రాసం కోసం ప్రత్యేకంగా కొంత భూమిని వదిలేస్తుంటారు. కానీ ఇక్కడి భూమి చాలా విలువతో కూడుకున్నది కావడంతో పంటలు పండించిన తర్వాత వచ్చే పశుగ్రాసంపైనే పశు పోషకులు పూర్తిగా ఆధారపడుతుంటారు. అయితే ఈ ప్రాంతంలో ప్రస్తుతం ఎర్రజొన్న పంట కోతకు వచ్చింది. జొన్న పంటను కోసాక లాప వస్తుంది. ఈ జొన్న లాప పశువులకు అత్యంత ప్రమాదకరం. ఈ జొన్న లాపలో హైడ్రోజన్ సయనైడ్ అనే విష పదార్థం ఉంటుంది. కావున ఈ జొన్న లాపను తిన్న పశువులు రెండు నుంచి మూడు గంటల్లో మృత్యువాత పడతాయి. ఈ పరిస్థితి నుంచి కాపాడటం కోసం పశు వైద్యశాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. పశువులు జొన్న లాప తినకుండా రైతులు జాగ్రత్త పడాలని సూచిస్తున్నారు. ఒకవేళ అనుకోకుండా పశువులు తిన్న సమయంలో వెంటనే సమాచారం ఇస్తే చికిత్స చేయడం ద్వారా వాటిని కాపాడవచ్చని సూచిస్తున్నారు.

జొన్న లాప మేపవద్దు



రైతులు పశువులకు జొన్న లాప మేపవద్దు. అనుకోని పరిస్థితుల్లో జొన్న లాపను పశువులు తిన్నట్లు గుర్తిస్తే వెంటనే పశు సంవర్ధక శాఖ అధికారులకు సమాచారం అందించాలి. మేము వెంటనే వచ్చి చికిత్స నిర్వహిస్తాం.

- లక్కం ప్రభాకర్, పశువైద్యాధికారి, పెర్కిట్, ఆర్మూర్